# చీప్ చాటింగ్

దుర్గమహంతి మోహనరావు


'మమ్మీ నేను వెబ్‌సైట్ కెళ్తున్నాను'.

'ఎందుకే?'

'చాట్ చేసుకోవాలి'.

'నువ్ ఇంట్లో వుంటే నోరు చాట్ బండార్, బయటికెళ్తే చాట్! నీకేం పని లేదా? ఇంట్లోనే వుండి నోట్స్ రాసుకోవచ్చు కదా'

'ఇప్పుడే వచ్చేస్తా, నువ్ టీవీ సీరియల్స్ చూస్తుండమ్మా'.





## నిజంగా డాక్టరే!

డాక్టర్ కావాలనుకుని. యాక్టరయ్యాను. ఇది హీరోయిన్లు పూర్వపు రోజుల్లో చెప్పే అరిగిపోయిన డైలాగ్ అయితే అదితి గోవిత్రికర్ మాత్రం మెడిసిన్ చదువుతూ యాక్టరయ్యింది. ఒక పాపకు తల్లయినా అదితి అందం ఏమాత్రం తగ్గలేదు. తన ఫిజిక్‌కి కారణం ఎప్పుడు ఏమి తినాలో, ఏమి తినకూడదో తెలుసుకోవడమేనట. ఆమె భర్త కూడా డాక్టర్. పెళ్లయింతర్వాత నటించడం వల్ల అవకాశాలు తగ్గిపోయాయనే విషయాన్ని అదితి ఒప్పుకోదు. హాలీవుడ్‌లో ఎందరో హీరోయిన్లు పెళ్లయిన తరువాతే రాణించారని వాదిస్తుంది.

'ఏంటో జీవితం! నీకేమో వెబ్, మీ నాన్నకేమో పబ్, నాకేమో ఈ టీవీ, మా చిన్నప్పటిరోజుల్లో ఫేమిలీ మెంబర్సంతా కల్సి యే పార్క్కో, పిక్‌నిక్‌కో, ఫ్రెండ్స్ ఇంటికో వెళ్ళేవాళ్ళం.

బంధువర్గం అంతా 'బంద్'వర్గంగా మారిపోయిన రోజులివి. ఈ స్పీడ్ యుగంలో ఎవరింటికెళ్ళినా కళ్ళన్నీ టీవీకి అప్పచెప్పేస్తారు, పిల్లలేమో హోమ్‌వర్క్‌ల పేరుతో రూం తలుపులేసుకుంటారు.

ఆయనొచ్చేవరకు నా బతుకు టివీకి బుక్కైపోవలసిందే. ఆయనొచ్చాక మాత్రం ఏముంటుంది పని. తిన్నాక వారు పేపర్లో తల దూరుస్తారు, నిద్రొస్తే తలగడలో తల దూరుస్తారు' . సుందరమైన లంకంత కొంపలో సుందరమ్మ హాల్లో ఒక్కత్తే కూర్చొని వాపోయింది.

సుందరమ్మ మొగుడు కేశవరావు కార్పొరేషన్ ఆఫీసులో లీగల్ మేనేజర్.

పెద్దబ్బాయి జస్ట్ ఇంజనీరింగ్ కంప్లీట్ చేసి అమెరికా ఫ్లైట్ ఎక్కటాన్కి రెడీగా వున్నాడు.

తర్వాతది వసుధ ఫైనలియర్ ఇంజనీరింగ్ వెలగబెడుతోంది. రెండోవాడు వాసు ట్రిపుల్ ఈ మిగిలిపోయిన ఇంజనీరింగ్ సీటు పేమెంట్లో సంపాదించి, బతుకు పేవ్‌మెంట్ మీద పడకుండా బయటపడ్డాడు. అయినా కాలేజీ నుంచి వచ్చాక బయట కాస్తా 'పిల్ల'గాలి పీల్చుకోలేక వుండలేడు.

ఎల్‌కేజీ నుండి ఎమ్‌సెట్ వరకు అమ్మనాన్న చెప్పినట్లే పుస్తకాలు మోసి ట్యూషన్లకి పోయి చివరికి ఓ ఇంజనీరింగ్ కాలేజీవాడయ్యాడు.

వసుధ చిన్నప్పటి నుండి ఆకతాయిగా ఆడమగ తేడా లేకుండా ఒక ఆట పట్టించడమే ఆమె పని. 'ఇంజనీరింగు చదువుతూ కూడా నీకిదేం బుద్ధే పిల్లా' అని తల్లి ఎన్నిసార్లు క్లాసుపీకినా పుట్టుకతో వచ్చే బుద్ధి పుడకల్తో పోద్దా అన్నట్లు లైఫ్ ఈజ్ కామెడీ మేకిట్ త్రిల్ అంటుంది వసుధ.

రోజూలాగే వసుధ ఇంటర్‌నెట్ కెళ్ళి చాటింగ్ ఓపెన్ చేసింది యే బకరాగాడు దొరుకుతాడాని. అరగంట తర్వాత దొరికాడు 'మాధవ్' అనే చాటింగ్ బాయ్. ఒకప్పుడు కౌబాయ్ ఫిల్మ్‌కున్న గిరాకుంది ప్రస్తుతం ఇంటర్‌నెట్ మార్కెట్‌లో చాటింగ్ బాయ్స్‌కి, చాటింగ్ గాళ్స్‌కి.

'హలో... మాధవ్... హౌ ఆర్ యూ? ... నా పేరు ప్రియ' మాధవ్‌కి అడ్రస్ చేస్తూ చాటింగ్ మొదలెట్టింది వసుధ ఉర్ఫ్ ప్రియ.

'ఫైన్.. థాంక్యూ ఫర్ కైండ్ చాటింగ్ ప్రియగారు!' రిప్లై ఇచ్చాడు మాధవ్.

'మీరేం చేస్తుంటారు'.

'ఎడ్యుకేషన్... ఫస్టియర్ ఇంజనీరింగ్ స్టడీస్.. ట్రిపుల్‌ఇ'

'ఫైన్ నేను కూడా ఫైనలియర్ ఐటి'

'మీ పేరెంట్స్'

'వున్నారు'

'వున్నారా... పోయారా అని నేనడగటం లేదు మేడమ్. ఏం చేస్తుంటారు అని'

'బిజినెస్... నన్ను మేడమ్ అననవసరం లేదు, ప్రియ అని పిలవండి చాలు'

'థాంక్యూ... బిజినెస్ అంటే?'

'పల్లీకాయలమ్ముతారు'

'హోల్‌సేలా'

'కాదు, థియేటర్ దగ్గర... హైటెక్ సిటీ నడివీధుల్లో'

'జోక్ చేస్తున్నారా .... ప్రియగారు'

'జోక్ కాదు నిజం! నన్ను గారు – మీరు – నీరు అని సంబోధించనవసరం లేదు. మీ'రు' భాష తీసేయండి'

'ఓ.కె. ప్రామిస్ ఇంకోసారి 'రు'వాడను... థాంక్యూ... థాంక్యూ..'

'ఫైనల్‌గా ఒక్క థాంక్స్ చెబితే చాలు, 'ఒట్టేసి' చెప్పనవసరం లేదు. మీ హాబీస్ ఏంటీ'

'బేబీస్‌ని చూట్టం'

'అంటే పార్ట్‌టైం బేబి క్రెచ్ రన్ చేస్తుంటారా?'

'బేబీస్ అంటే మీలాంటి బేబీస్‌ని అని అర్థం...'

'నా హాబీస్ ఏంటో తెల్సా? మీలాంటి వాళ్లని కేపాల్‌కి పంపించటం'

'నేపాల్, భూపాల్, టినోపాల్ అంటే తెల్సుకాని ఈ కేపాల్ యేంటీ?'

'అదొక బోన్ సెట్టింగ్ సెంటర్. డి-లింక్ అయిన బోన్స్‌ని లింక్ అప్ చేస్తారు'

'యూ... ఫన్నీ గాళ్'

'లైఫ్ ఈజ్ ఫన్... ఓ..కె. బై.. వుంటాను' (చి)లిపి కబుర్లతో ముగించింది వసుధ.

* * *

'మమ్మీ నేను వెబ్‌సైట్ కెళ్తున్నాను' రోజూలాగానే వసుధ అమ్మకి 'బై' చెప్పి వెళ్ళిపోయింది.

'ఏంటోనే! నీ సైట్ నాకర్థం కావటం లేదు. నాకేమో టివి చూసి

చూసి సైటొచ్చేసింది. ఇంతకీ ఆ వాసుగాడేడి? వాడే సైట్‌లో తిరుగుతున్నాడో?! ఈ లంకంత కొంపలో నేనొక్కదాన్నే బల్లిలా బుల్లితెరకి అతుక్కు పోవల్సిందే' ఆల్‌మోస్ట్ గొణుక్కుంటూ తలుపేసు కుంది.

'హలో... ప్రియా... ఈనెలరోజుల చాటింగ్‌లో నువ్ నాకెంతో దగ్గరైనట్టనిపిస్తుంది. నా హార్డ్‌డిస్కని నీ మెమోరీస్‌తో నింపేస్తున్నావ్' చాటింగ్ స్టార్ట్ చేశాడు మాధవ్.

'లగ్నం అంత దగ్గరయ్యామా?' క్వశ్చన్ బ్యాంక్ ఓపెన్ చేసింది ప్రియ.

'లగ్నం వరకు వచ్చేంత 'సీన్' వద్దులెండి'

'లగ్నం అంటే పెళ్ళి లగ్నం అనుకుంటున్నారా? తూర్పున భూమ్యాకాశాలు కల్సినట్లు కనిపించే ప్రదేశాన్ని 'లగ్నం' అంటారు'

'తమకి ఖగోళ శాస్త్రంలో కూడా పరిజ్ఞానం వుందా? మన కలయిక కూడా అంతేనంటారా?' అమాయకంగా ప్రశ్నించాడు మాధవ్.

'యూ ఇడియట్ ... రాస్కెల్... కంప్యూటర్ నేర్చిన కుక్క 'ఉస్కో అంటే యునిక్స్-స్కో' అందట. అలావుంది నీ వాలకం'.

'ఆ... మరీ అంత కోపం ఎందుకు ప్రియ! తిట్టకు. కోపంలో నీముఖం ఎంత అందంగా వుంటుందో చూడాలనుంది. ఎన్ని రోజులీ 'విండోస్ లుక్స్'.

'కనిపించే అమ్మాయిలందరికీ ఇలానే ఐ-లింక్‌తో కలిపి లైనేస్తున్నావా?'

'ఈ అబ్బాయి చాలా మంచోడు! కనిపించని అమ్మాయిలతోనే ఈ చాటింగ్'

'అందుకే నువ్ నాకు నచ్చావ్'

'యాహూ.. మరి మనం ఎన్టీఆర్ గార్డెన్‌లో కల్సుకుందామా, రేపు నేను యెల్లో టి షర్ట్ వేసుకొస్తాను'

'ఇదేమైనా టిడిపి పార్టీ మీటింగా. అయినా ఇప్పుడు కాంగ్రెస్ జమాన వచ్చేసిందిగా'



## పాపం జూలీ...

బోలెడంత ప్రచారం జరిగిన 'జూలి' సినిమా పరిస్థితి జాలిగొలిపేలా తయారయింది. టన్నులకొద్దీ సెక్స్ గుమ్మరించినా జనం ఆదరించలేదు. ఇవాళ చాలామంది కుర్ర దర్శకులు ఇక్కడే పప్పులో కాలేస్తున్నారు. ఓ కాలంనాడు బాలచందర్ తీసిన 'జీవితరంగం' సినిమాకూ ఈ సినిమాకూ కొన్ని పోలికలున్నాయి. ఆరోజుల్లో బాలచందర్ కూడా తన హీరోయిన్ ప్రమీల మీద కొన్ని బోల్డ్‌సీన్లు తీశాడు. కానీ అవన్నీకూడా ఒక పద్ధతిలో వచ్చాయి. జూలీ విషయంలో అంతా అతిగా జరిగింది. బండగా జరిగింది. జనం శృంగారానికి తన్మయులయ్యేలా దృశ్యం పండాలి. అంతేగానీ ఇకచాల్లే లేచి బట్టలు కట్టుకో అని హీరోయిన్ని కేకలేసేలా వుండకూడదు. ఇవాళ జూలీకి జరిగింది అదే...



## బ్యాడ్‌లక్ అమ్రితా

మలైకా అరోరా చెల్లి అమ్రితాకి మోడలింగ్‌లోనే కాలం కలిసొచ్చింది కాని సినిమాల్లో చుక్కెదురైంది. తొలిచిత్రం కిత్నే దూర్ కిత్నేపాస్ ఘోరంగా దెబ్బతింది. గర్ల్‌ఫ్రెండ్ సెన్సేషన్ సృష్టించింది కాని డబ్బులు రాలేదు. ఎంటివి యాంకర్‌గా చాలామందికి పరిచయమైన అమ్రితాకి ఎంత రెచ్చిపోయి తెరపై కనిపించినా బ్రేక్ రావడం లేదు. సల్మాన్ కొత్త సినిమా ముజ్‌సే షాదీ కరోగీలో కూడా అమ్రితా నటించింది. సల్మాన్‌కే టైం బాగాలేదు. ఇక అమ్రితా పరిస్థితి ఏంటో?

'అబ్బా! మీ లేడీస్ ఇంతేనండీ. డ్వాక్రా గ్రూపుల్లో చేరి డ్రోక్ర తిని, పార్టీలు మార్చేస్తున్నారు. చాలా థాంక్స్ ప్రియ. నిన్ను ఇంత తొందర్లో కలుస్తానని అనుకోలేదు. ఓ.కే. నువ్వు వస్తావని మెగా హోప్స్ పెట్టుకుంటాను. డోంట్ బి లేట్'

''లేట్' అంటే 'కీర్తిశేషులు' అని నీ అర్ధం కాదు కదా! ఓ.కె. ఇన్‌టైమ్‌కే వస్తాను'' బ్రీఫ్‌గా ఫైల్ క్లోజ్ చేసింది ప్రియ.

యాహూ... అని పొలికేకేసి కీబోర్డు విరగ్గొట్టేంత పనిచేశాడు మాధవ్.

* * *

ఎన్టీఆర్ గార్డెన్ టూరిస్టులతో, కొత్తగా పెళ్ళైన జంటలతో, కాలేజీ స్టూడెంట్స్‌తో, లవర్స్‌తో కోలాహలంగా పెళ్ళి పందిరిలా కళకళలాడిపోతోంది. అప్పుడే అడుగుపెట్టిన ప్రియ పసుపుపచ్చ చొక్కా కోసం కలియజూడసాగింది. ఆర్డెన్ రెస్టారెంట్‌లో పాత కారు మోడల్లో ఫోర్‌చైర్స్ సీటింగ్ ఎకామడేషన్ చివరగా ఓ యువకుడు కూర్చున్నాడు ఎల్లో టీషర్ట్‌తో. వడి వడిగా దగ్గరకెళ్ళింది ప్రియ.

'హాయ్!... వాసు ఏంట్రా హీరోలా ఎవరికోసం బీటుకొడుతున్నావ్'

'హాయ్! అక్కా! ... నువ్వు... ఇక్కడకొచ్చావేంటి?'

'ఆ.. ఏంలేదురా మాధవ్ అని నా ఇంటర్‌నెట్ ఫ్రెండ్ ఎల్లో టీషర్ట్‌లో వస్తానన్నాడు. నిన్ను చూసి అతనేనేమో అనుకున్నాను'.

'అక్కా... నువ్వు నన్ను ఫూల్ చెయ్యటానికి ఈరోజు ఏప్రిల్ ఫస్ట్ కాదుకదా! నాకెందుకీ 'అగ్నిపరీక్ష' అక్కను చూసిన 'భగ్న' హృదయంతో అడిగాడు వాసు.

'అగ్నిపరీక్షలు ఫైర్ సర్వీసు వాళ్ళకుంటాయి నీక్కాదు. నీలాంటి వాళ్ళు రోజూ ఫూల్స్ కాకుండా వుండాలని, నెల రోజుల నుండి నిన్ను ఫాలో అవుతున్నాను. ఒకరోజు నీ డైరీ కూడా చదివానా. నా తమ్ముడివేనని కన్‌ఫర్మ్ చేసుకున్నాను. నాన్నగారు లీగల్ మేనేజర్ కదా అని నువ్ ఇల్లీగల్‌గా బిహేవ్ చెయ్యొచ్చనుకుంటున్నావా? బోలెడు డబ్బుపోసి పేమెంట్ సీటు కొని చదివించేది నువ్వొక ఇంజనీర్ కావాలని. వాసు, బ్రెయిన్ యొక్క నేచురల్ బిహేవియర్ చదువుకున్నవాడికి, లేనివాడికి ఒకేలా వుంటుంది. కాని నీకంటూ ఒక లక్ష్యం (ఆబ్జెక్టివ్) ఐమీన్ గోల్ వుంది, దట్ ఈజ్ ఎడ్యుకేషన్. ప్రస్తుతం నీకది టాప్ ప్రయారిటీ. అది కంప్లీట్ చెయ్యటానికి నాలుగేళ్ళు డెడ్‌లైన్ కూడా వుంది. వీటిని బ్రెయిన్ సాఫ్ట్‌వేర్‌లో ఒ.పి.డి. అంటారు. అంతే ఆబ్జెక్టివ్స్, డెడ్‌లైన్, ప్రియారిటీస్. మనలో ప్రతి ఒక్కరి బ్రెయిన్ ఆటోమేటిక్ తింకింగ్ మోడ్‌లోనే (ఎ.టి.ఎమ్) పనిచేస్తుంది. అంటే బ్రెయిన్ తనకు అలవాటుపడ్డ, తెలిసిన సులువైన, మార్గంలోనే ఆలోచిస్తుంది. దాన్ని డెలిబరేట్ థింకింగ్ మోడ్‌లో (డి.టి.ఎమ్) పనిచేయించాలి. ఎప్పుడూ ఆర్గనైజ్డ్ థింకింగ్ చెయ్యాలి. సెల్ఫ్ డిసిప్లైన్‌తో పెరిగినప్పుడు నువ్వొక మహోన్నత వ్యక్తిగా మారుతావు. అంతేకాని ఇలా వెబ్‌సైట్‌లో చిట్-చాట్ చేసుకుంటూ గాళ్‌ఫ్రెండ్స్‌తో సినిమాలకి, షికార్లకి తిరగటానికి కాదు. కెరీయర్ ఆలోచించు. పిచ్చివేషాలెయ్యకు. మన పేరెంట్స్ మన కోసం ఎంత కష్టపడుతున్నారో అర్ధం చేసుకో' అక్క హృదయంతో మందలించింది వసుధ.

'సారీ అక్కా... ఇంకెప్పుడు మిస్‌బిహేవ్ చెయ్యను. ప్రామిస్' ఆమె చేతిలో చెయ్యివేశాడు.

'వెరీగుడ్! మనిద్దరి 'భేటీ'లో చివరిది 'టీ' తీసుకుందాం పద' అంది. ఆమె కళ్ళు ఆనందంతో మెరిశాయి.

'వద్దక్కా చాట్ బండార్‌కెళ్ళి నీకిష్టమైన చాట్ తిందాం' పకపక నవ్వేశాడు వాసు.

శృతి కలిపింది వసుధ.

★